నిట్‌లో హోలీ ఆడుతున్న విద్యార్థులు

హోలీ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

కాజీపేట: రంగులు చల్లుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో హోలీ వేడుకల్లో నృత్యం చేస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో హోలీ వేడుకలు సోమవారం అంబరాన్నంటాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకోగా ఊరూవాడా వర్ణశోభితమైంది. ముఖ్యంగా యువతీయువకులు సంబురాల్లో మునిగారు. దోస్తులతో కలిసి బైక్‌లపై తిరుగుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. కూడళ్ల వద్ద నృత్యాలతో హోరెత్తించారు.

ఘనంగా హోలీ

- జిల్లాల్లో రంగుల పండుగ
- ఆడిపాడిన చిన్నారులు, పెద్దలు, నాయకులు
- ఊరూరా సందడి వాతావరణం

పోచమ్మమైదాన్ : వరంగల్ ఏసీపీకి హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు సిబ్బంది


చెన్నారావుపేట : హోలీ వేడుకల్లో పాల్గొన్న నాయకులు


31వ డివిజన్ హోలీ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మామిండ్ల రాజు

నమస్తే, నెట్‌వర్క్: హనుమకొండ జిల్లాలో తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ ఉ మ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో సభ్యులు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, టీజీవో వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణికుమార్ పాల్గొన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లాను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యదర్శి బీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పీ వేణుగోపాల్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, రామునాయక్, లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు. అలాగే న్యూశాయంపేట 31వ డివిజన్‌లో కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో హోలీవేడుకలు నిర్వహించారు. పరకాల పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు మడికొండ శ్రీను ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. హనుమకొండలోని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులతో వేడుకలు జరుపుకున్నారు. కాజీపేట పట్టణంలోని ప్రజలందరూ సోమవారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సీఐ సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ఎస్సై శివకృష్ణ, నవీన్‌కుమార్, లవన్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు. బాపూజీనగర్ చౌరస్తాలో ఆదివారం అర్ధరాత్రి బీఆర్ఎస్ నాయకులు కామదహనం నిర్వహించి హోలీ జరుపుకున్నారు.

పోచమ్మమైదాన్ : మట్టెవాడలో ..

నల్లబెల్లి : హోలీవేడుకల్లో యువకులు

కలెక్టర్ సిక్తా పట్నాయక్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లాకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్న టీజీవో నేతలు

పోలీసు కమిషనరేట్‌లో..

హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో జరిగిన హోలీ వేడుకల్లో సీపీ అంబర్ కిశోర్ ఝా, డీసీపీలు అబ్దుల్ బారి, రవీందర్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేశ్‌కుమార్, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, కిశోర్‌కుమార్, సత్యనారాయణ, నందిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాలో..

వరంగల్ కలెక్టరేట్ ఆవరణలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగులు హోలీ వేడుకలు నిర్వహించారు. అలాగే, వరంగల్ మట్టెవాడ ఏసీపీ కార్యాలయంతో పాటు సివిల్, క్రైమ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో సిబ్బంది రంగులు చల్లుకుంటూ, స్వీట్స్ పంపిణీ చేశారు. ఏసీపీ నందిరాం నాయక్‌కు సీఐలు తుమ్మ గోపి, కే శ్రీధర్‌తో పాటు పలు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మట్టెవాడ ఏరియాలోని పలు ప్రాంతాల్లో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 28వ డివిజన్ పిన్నావారివీధిలో కార్పొరేటర్ గందె కల్పన-నవీన్ దంపతుల ఆధ్వర్యంలో హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. డివిజన్‌లోని చిన్న పిల్లలకు ఆర్గానిక్ కలర్ ప్యాకెట్లను అందజేశారు. అలాగే, చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌లో పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి ఆధ్వర్యంలో, ఖానాపురంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రఘునాథ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు నిర్వహించారు. నల్లబెల్లి, పర్వతగిరి మండలాల్లో కూడా హోలీవేడుకలు ఘనంగా జరిగాయి.

గిర్మాజీపేట: హోలీ సంబురాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కల్పనానవీన్ దంపతులు

ఖానాపురం : హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

పర్వతగిరి : రంగులు పులుముకుంటున్న చిన్నారులు

భిలావరంగల్ : వరంగల్ కలెక్టరేట్ ఆవరణలో హోలీ సంబురాలు జరుపుకుంటున్న టీఎన్జీవోస్ ప్రతినిధులు

హోలీ ఆడుతున్న విద్యార్థులు

వరంగల్‌లో హోలీ ఆడుతున్న మహిళలు

వెంకటేశ్వర్‌రావుకు డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న వెంకటేశ్వర్‌రావు

కరీమాబాద్, మార్చి 25 : విద్యారంగంలో చేపడుతున్న సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నందుకు గాను నడిపెల్లి వెంకటేశ్వర్‌రావుకు అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన జ్యోతిష్ యోగ శాస్త్ర యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయనను పలువురు అభినందించారు.

రేపు డీసీసీబీ మహాజన సభ

సుబేదారి, మార్చి 25 : ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజన సభ ఈ నెల 27న నిర్వహించనున్నారు. హనుమకొండలోని బ్యాంకు కార్యాలయంలో ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్లు బ్యాంకు సీఈవో మహ్మద్ వజీర్ సుల్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.
NTW-321500

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

రైలుకింద పడి వృద్ధుడి ఆత్మహత్య

భిలావరంగల్, మార్చి 25 : రైలుకింద పడి గుర్తు తెలియని వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 60 ఏళ్ల వయసు కలిగిన వృద్ధుడు హంటర్‌రోడ్డు సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి ఛాతిపై శ్యామల అనే పేరుతో పచ్చబొట్టు తప్ప మరే ఇతర వివరాలు లభించలేదు. దీంతో రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు.

కారు-బైక్ ఢీ.. వ్యక్తి మృతి

కాజీపేట, మార్చి 25 : నిట్ సమీపంలో బైక్‌ను కారు ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, తిరుమలపురం గ్రామానికి చెందిన గోపగాని సురేందర్ (36) నగరంలోని భీమారంలో కుటుంబంతో నివాసముంటున్నారు. సురేందర్ ఉదయం రాపిడోలో, సాయంత్రం స్విగ్గీలో పార్ట్ టైం జాబ్ చేస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి సురేందర్ తన బైక్‌పై నిట్ ఏటీఎం వద్ద యూటర్న్ తీసుకుంటున్నాడు. హనుమకొండ నుంచి కాజీపేటకు వెళ్తున్న కారు వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టగా, సురేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో సురేందర్‌ను దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందినట్లు తెలిపారు. భార్య సృజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని చెప్పారు.

ఎంజీఎం దవాఖానలో వ్యక్తి అదృశ్యం

బీ రాజు

పోచమ్మమైదాన్, మార్చి 25 : వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్న ఒక వ్యక్తి అదృశ్యమయ్యాడు. మట్టెవాడ పోలీసుల కథనం ప్రకారం.. గీసుకొండ మండలానికి చెందిన బాదావత్ రాజు (48) అనారోగ్యంతో ఎంజీఎం దవాఖానలో చేరి, చికిత్స పొందుతున్నాడు. ఆదివారం సాయంత్రం బయటికి వెళ్లివస్తానని చెప్పి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాలు వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో రాజు కుమారుడు బాదావత్ గణేశ్ ఫిర్యాదు మేరకు మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. రాజు ఆచూకీ తెలిసినవారు 8712685005కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దామెర, మార్చి 25 : మండలంలోని ల్యాదెళ్ల గ్రామానికి చెందిన సంగాల రాజు (32) చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై కొంక అశోక్ సోమవారం తెలిపారు. రాజు ఈ నెల 21న ఒగ్లాపూర్ నుంచి దామెరకు బైక్‌పై వస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన రాజును చికిత్స కోసం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్చరీ పోటీల్లో ఆర్డీఎఫ్ విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ చూపిన ఆర్డీఎఫ్ క్రీడాకారులు

పర్వతగిరి, మార్చి 25 : ఆర్చరీ పోటీల్లో వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్‌లో ఆర్డీఎఫ్ అకాడమీ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఎన్టీపీసీ సౌత్ జోన్ ఖేలో ఇండియా ఓపెన్ ఆర్చరీ చాంపియన్‌షిప్ 2024 పోటీలు ఇటీవల చెన్నైలో జరిగాయి. ఇందులో వ్యక్తిగత విభాగంలో కల్లెడ ఆర్డీఎఫ్ క్రీడాకారులు కోల అచ్యుత్ అత్యుత్తమ ప్రతిభ చూపి ప్రథమ స్థానం కైవసం చేసుకుని, బంగారు పతకంతో పాటు రూ.10వేల నగదు బహుమతి అందుకున్నారు. అలాగే, బండారి భరత్ రెండో స్థానం, సముద్రాల అఖిల్ మూడో స్థానంలో నిలిచారు. ఎలిమినేషన్స్ మ్యాచ్‌లో సముద్రాల అఖిల్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకంతో పాటు రూ. 20 వేల నగదు బహుమతిని సాధించాడు. కోల అచ్యుత్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకంతో పాటు రూ.10 వేల నగదు అందుకున్నట్లు ఆర్డీఎఫ్ కోచ్‌లు రేణు మండల్, గుగులోత్ చందులాల్ తెలిపారు. ఈ మేరకు క్రీడాకారులను ఆర్డీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రబెల్లి రామ్మోహన్ రావు, ప్రిన్సిపాల్ జనార్దన్‌తో పాటు కోచ్‌లు అభినందించారు.

వైభవంగా చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం


దామెర : కల్యాణం జరుపుతున్న అర్చకులు

దామెర, మార్చి 25 : మండలంలోని కోగిల్వాయి చంద్రగిరి చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర కమిటీ చైర్మన్ గుండా సురేశ్ దంపతులు, సభ్యులు పుస్తెలు, మట్టెలు, పట్టు వస్త్రాలు తీసుకురాగా, ఆలయ ప్రధాన అర్చకులు దివి వెంకటజోగాచార్యులు, కేశవాచార్యులు స్వామివారి కల్యాణ క్రతువు నిర్వహించారు. ఎంపీటీసీ సంగనబోయిన మౌని క, సాంబయ్య, జంగిలి వేణు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

ఐనవోలు: మండలంలోని పున్నేల్ రామాలయంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వ ర్యంలో సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి శివకుమార్ శాస్త్రీ, మండల ధర్మ ప్రచార కన్వీనర్ అమరవాది సారంగపాణి, ఎస్ ప్రభాకర్‌రావు, ఎస్ దేవేందర్ రావు, పిన్నింటి గోపాల్‌రావు, సంపత్‌రావు, రాజు, మోహన్‌రావు, శ్రీధర్ పాల్గొన్నారు.

ఐనవోలు: పున్నేల్ రామాలయంలో ..


సప్తవర్ణ అలంకరణలో రుద్రేశ్వరస్వామి

'సప్తవర్ణ' రుద్రేశ్వరుడు

హనుమకొండ చౌరస్తా: చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి సోమవారం సందర్భంగా రుద్రాభిషేకాలు, అర్చనాది కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రేశ్వరుడికి మోదుగుపూల రసంతో తయారు చేసిన రంగులతో అలంకరించారు. హోలీ సందర్భంగా వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు.

వృథాగా పోతున్న తాగునీరు

వృథాగా పోతున్న తాగు నీరు

కమలాపూర్, మార్చి 25 : అసలే వేసవి కాలం.. ఓ వైపు తాగునీరు, సాగునీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే ఇక్కడ మాత్రం మిషన్ భగీరథ అధికారులు నల్లాలకు ఆన్‌ఆఫ్ బిగించకపోవడంతో తాగునీరు వృథాగా పోతున్నది. మండలంలోని ఉప్పల్ బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద ఉన్న నల్లాలకు ఆన్‌ఆఫ్‌లు లేకపోవడంతో తాగునీరు వృథా అవుతున్నది.

భిలావరంగల్ కత్తికోట వద్ద దాడులు చేసుకుంటున్న యువకులు

కత్తికోటలో యువకుల హల్‌చల్

మద్యం మత్తులో పరస్పర దాడులు

భిలావరంగల్, మార్చి 25: హోలీ పండుగ సందర్భంగా భిలావరంగల్, కరీమాబాద్, కాశీబుగ్గ ప్రాంతాలకు చెందిన యువకులు స్థానిక కత్తికోటలో బహిరంగంగా మద్యం తాగి, ఆ తర్వాత మూడు వర్గాలుగా విడిపోయి పరస్పరం దాడులు చేసుకున్నారు. పిడిగుద్దులు, రాళ్లు విసిరేసుకుంటు రోడ్లపై పరుగులు పెట్టారు. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గాయాలైన వారిని పలువురు దవాఖానకు తరలించారు. కొందరు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది.

గుడ్లగూబ పుస్తకావిష్కరణ

శాయంపేట మార్చి 25 : బహుజన సాహిత్య చైతన్య వారధిగా గుడ్లగూబ పుస్తకం నిలుస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ బహుజన నాయకుడు నలిగంటి శరత్ కుమార్ అన్నారు. శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో విద్యార్థి నాయకుడు చెల్పూరి మొగిలి రాసిన గుడ్లగూబ పుస్తకం ఆవిష్కరణ శ్రీకాంత్ అధ్యక్షతన సోమవారం జరిగింది. పుస్తక సమీక్షకులు కట్కూరి మహేందర్, జన నిర్ణయం దినపత్రిక ఎడిటర్ డీ రాజేందర్, ద్రావిడ కళ సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రామంచభరత్ పాల్గొన్నారు.

బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా అరూరి రమేశ్

అరూరి రమేశ్

వరంగల్, మార్చి 25 : బీజేపీ అధిష్టానం వరంగల్ పార్లమెంట్ టికెట్‌ను అరూరి రమేశ్‌కు కేటాయించింది. కేంద్ర నాయకత్వం విడుదల చేసిన 5వ జాబితాలో అరూరి పేరును ప్రకటించింది. ఆయన గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేశారు, 2014, 2019 శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చెందారు. బీజేపీలో చేరిన ఆయన ప్రస్తుత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్నారు.

ఉగ్ర నరసింహస్వామి జాతరకు తరలిరావాలి

చెన్నారావుపేట, మార్చి 25: మండలంలోని కోనాపురంలో గుట్టపై స్వయంభు ఉగ్ర నరసింహస్వామి జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా ఏటా కోనాపురంలోని ఉగ్రనరసింహస్వామి ఆలయానికి ప్రభ బండ్లతో వచ్చి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఈసారి కూడా ప్రజలు డప్పుచప్పుళ్లు, ప్రభ బండ్లతో జాతరకు అధికసంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న వారి కోరికలు తప్పకుండా నెరవేరుతాయని ఆలయ అర్చకుడు శివకృష్ణమాచార్యులు తెలిపారు. జాతర స్వామివారి కల్యాణంతో ప్రారంభమై 29న రథోత్సవంతో ముగుస్తుందని పేర్కొన్నారు.

కోనాపురంలో ఉగ్రనరసింహస్వామి

గోవులను అక్రమంగా తరలించొద్దు

నయీంనగర్, మార్చి 25 : గోవులను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై దేవేందర్ హెచ్చరించారు. కేయూసీ పోలీసు స్టేషన్ పరిధిలోని కోమటిపల్లి టోల్‌ప్లాజా నుంచి డీసీఎంలో అక్రమంగా గోవులను తరలిస్తున్నట్లు సమాచారం వచ్చింది. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని గోవులను తరలిస్తున్న రవి, రచ్చయ్య, సాయి కుమార్‌పై కేసు నమోదు చేసి, 20గోవులను ముప్పారం సమీపంలోని బృందావన్ గోశాలను తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఉచిత డీఎస్సీ కోచింగ్‌కు నేటితో ముగింపు

హనుమకొండ చౌరస్తా, మార్చి 25 : షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల 100 మంది అభ్యర్థులకు రెండు నెలల పాటు ఇచ్చే ఉచిత డీఎస్సీ కోచింగ్‌కు ఈ నెల 26తో గడువు ముగుస్తుందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి నిర్మల, ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ సంచాలకులు కొంగర జగన్మోహన్ తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి జూన్ 2 వరకు ఉచిత వసతి, భోజనంతో కూడిన శిక్షణ ఇస్తామని, tsstudycircle.co.in ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, డైట్ లేదా బీఎడ్ ఉత్తీర్ణులై ఉండాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పరకాల, మార్చి 25 : విద్యుత్ మరమ్మతుల వల్ల మంగళవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాగారం సబ్ స్టేషన్ పరిధిలోని మల్లక్కపేట 11కేవీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 6గంటల వరకు సరఫరాను నిలిపివేస్తామని పేర్కొన్నారు.

గుడుంబా విక్రేతలను పోలీసులకు పట్టించిన యూత్ సభ్యులు

ఆత్మకూరు, మార్చి 25 : హౌసుబుజుర్గు గ్రామంలో సోమవారం ఇద్దరు గుడుంబా అమ్ముతుండగా సమైక్య యూత్ సభ్యులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గూడేనికి చెందిన ఒక మహిళ, ఒక పురుషుడు గుడుంబా విక్రయిస్తుండగా, పట్టుకుని వారి వద్ద నుంచి 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించామన్నారు. యూత్ సభ్యులు దినేశ్, ఖాసిం, అజ్మత్, సలీం, ఉమర్‌ఖాన్, యాకూబ్, మహ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి

సీఐ శివకుమార్‌ను సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం సభ్యులు

గిర్మాజీపేట, మార్చి 25 : తమ సమస్యలను తెలపడానికి వచ్చే వృద్ధుల కోసం పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ సీఐ శివకుమార్‌ను కలిసి కోరారు. నూతనంగా విధుల్లో చేరిన శివకుమార్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం, మిత్రసలహా కమిటీ సభ్యులు డాక్టర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్, సంజీవరావు, మంచాల కమల, గుర్రపు నరసింహరాములు, వనజ, సూర్యనారాయణ, రాజమౌళి పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు

పర్వతగిరి, మార్చి 25 : అయ్యప్ప స్వామి వారి జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. గురుస్వాములు చింతకుంట్ల మల్లికార్జున్, ఆనంద్, సముద్రాల వెంకన్న స్వామి వారి పాల్గొన్నారు.